# ప్రజల మనసులు గెలుచుకున్న పార్టీ బీఆర్ఎస్

- పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు



యువకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



మంత్రి తలసానికి మద్దతుగా భోలక్‌పూర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఎం.మహేందర్, మహేశ్, నాగలక్ష్మి, లక్ష్మి

బేగంపేట్ నవంబర్ 8: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో ప్రజల మనసులు గెలుచుకున్న పార్టీ బీఆర్ఎస్ అని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని అన్నారు. పేదింటి ఆడపడుచు పెండ్లికి లక్ష నూట పదహార్లు ఆర్థిక సాయం వృద్ధులు, వితంతువులు వికలాంగులకు పెన్షన్ పంపిణీ పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలతో దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరుతున్నారని తెలిపారు. బేగంపేట్‌కు చెందిన నానీ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, అన్వర్, హమీద్, ఫయాజ్, రఘు, అలాగే బన్సీలాల్‌పేట్‌కు చెందిన మరో పది మంది బీఆర్ఎస్‌లో చేరారు.

### బన్సీలాల్‌పేటలో...

బన్సీలాల్‌పేట్ : సనత్‌నగర్ నియోజకవర్గంలోని భోలక్‌పూర్, బోయిగూడ ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



బోయిగూడలోని పార్థివాడలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, నాయకులు కామ్‌రాజ్, ఎ.శ్రీనివాస్, సంతోశ్, ఎం.శ్రీనివాస్, శివకుమార్, రాజు



బోయిగూడలోని టైలర్ షాపులో బీఆర్ఎస్ నాయకులు కమల్‌కుమార్, శ్రీనివాస్, రుక్ముద్దీన్, కల్యాణ్‌రామ్ ప్రచారం



బోయిగూడ ఐడీహెచ్ కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు షేక్ షరీఫ్, ఎం.శ్రీనివాస్, శివకుమార్, మహేందర్, సంతోష్ తదితరులు



గొల్లకొమరయ్య కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ డివిజన్ ఇన్‌చార్జి బాల్‌రాజ్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, కేఎమ్.కృష్ణ, తదితర నాయకులు

# పింఛన్లే మా కుటుంబానికి 'ఆసరా' : ఎల్లమ్మ, లబ్ధిదారురాలు

బన్సీలాల్‌పేట్, నవంబర్ 8: సనత్‌నగర్ నియోజకవర్గంలోని బన్సీలాల్‌పేట్ చాచానెహ్రూనగర్ బస్తీలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే సమయలో డి.ఎల్లమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లిన నాయకులు కారు గుర్తుకే ఓటు చేయాలని ఆమెను అభ్యర్థించారు. అప్పుడే ఇంట్లో నుంచి బయటకు వచ్చిన ఆమె కుమారుడు, దివ్యాంగుడైన విజయ్‌శేఖర్ బీఆర్ఎస్ కరపత్రాన్ని పట్టుకుని ఆనందం వ్యక్తం చేశాడు. తమ కుటుంబానికి సీఎం కేసీఆర్ దైవంతో సమానమని, ప్రతి నెలా వస్తున్న అసరా పింఛన్ డబ్బులే కుటుంబ పోషణకు ఆధారంగా నిలిచాయని ఎల్లమ్మ తెలిపింది.

అప్పట్లో పాలకులు నెలకు 75 రూపాయల ఫించన్ ఇచ్చేవారని, ఆ తరువాత రూ. 200 ఇచ్చారని, అది తీసుకోవడానికి రోజంతా పడిగాపులు కాసేవారమని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ నెలకు వెయ్యి రూపాయలకు పెంచారని, ప్రస్తుతం రూ. 2 వేలు నేరుగా బ్యాంకు ఖాతాలోనే పడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. తన కుమారుడు దివ్యాంగుడని అతడికి నెలకు రూ. 4 వేల పింఛన్ వస్తున్నదని, తమ ఇద్దరికి కలిపి వచ్చే ఆరు వేల రూపాయలే తమకు ఆధారంగా మారాయాని చెప్పింది. సీఎం కేసీఆర్ త్వరలో ఫించన్ మూడు వేలకు పెంచనున్నారని, ఆ తరువాత ఏడాదికి ఐదు వందల చొప్పున పెంచుతామని మెనిఫెస్టోలో ప్రకటించారని బీఆర్ఎస్ నాయకులు చెప్పగా, పెద్ద కొడుకులాగా తమను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌కే తాము ఓటు వేస్తామని ఎల్లమ్మ సంతోషంతో తెలిపారు. మంచి పనులు చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ లాంటి వారే మళ్లీ ఎన్నిక కావాలని ఎల్లమ్మ పేర్కొన్నారు.



బీఆర్ఎస్ కరపత్రంతో దివ్యాంగుడు విజయ్‌శేఖర్, ఆయన తల్లి ఎల్లమ్మ

### ఇంటింటి ప్రచారం



రామస్వామి కాంపౌండ్ బస్తీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు నాగభూషణం, సురేశ్‌కుమార్ – బన్సీలాల్‌పేట్

## వైద్యురాలిని మోసం చేసిన సైబర్ నేరగాళ్లు

వెంగళరావునగర్,నవంబర్ 8 : ఓ వైద్యురాలిని సైబర్ నేరగాళ్లు మోసగించారు. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్ కాలనీలో నివాసం ఉండే డాక్టర్ ఎ.సీతాదేవి(74)కి అమెరికాలో ఉంటున్న ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ లక్ష్మి ఫ్రెండ్. ఇటీవల తనకు అర్జంట్‌గా డబ్బు అవసరం ఉందని లక్ష్మి పైరిట వాట్సాప్‌లో సీతాదేవి సందేశం వచ్చింది. నిజమేనని నమ్మి భూపేందర్ సింగ్ అనే వ్యక్తి బ్యాంక్ ఖాతాకు డబ్బును పంపింది. ఇటీవల మరో స్నేహితురాలు డాక్టర్ అరుణశ్రీ కలువగా తనకు కూడా అలాంటి సందేశం వచ్చిందని తెలిపింది. దీంతో సీతాదేవి అమెరికాలో ఉంటున్న స్నేహితురాలికి కాల్ చేయగా... ఆ సందేశం తాను పంపింది కాదని చెప్పింది. దీంతో మోసపాయానని గ్రహించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఎంఐఎం టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి..



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్, నవంబర్ 8: ఎంఐఎం పార్టీ నుంచి టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని ఎంఐఎం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. బుధవారం సాయంత్రం యూసుఫ్‌గూడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ..అసెంబ్లీ ఎన్నికలలో మజ్లిస్ నుంచి పోటీచేయాలని భావించానని.. ఆ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని వెల్లడించారు. ఈ మేరకు ఏఐ ఎంఐఎం పార్టీకి రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల లో స్థానికేతరులు ఎక్కువ మంది పోటీలో ఉన్నారని.. సమస్యల పరిష్కారానికి స్థానికుడైన తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మహిళల భద్రతకు పెద్ద పీట

- తెలంగాణ ప్రభుత్వం మహిళా పీఎస్‌ల ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు..

జూబ్లీహిల్స్, నవంబర్ 8 : మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ తెలంగాణ ప్రభుత్వం నగరంలో మహిళా పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేయడంతో మహిళలకు మంచి రోజులొచ్చాయని చెప్పవచ్చు. వివాహానంతరం ఎదుర్కొనే సున్నితమైన సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక తీవ్ర సంఘర్షణను ఎదుర్కొనే మహిళలకు ఈ పోలీస్ స్టేషన్లు అండగా నిలుస్తున్నాయి. మహిళల సమస్యల పరిష్కారానికి భరోసా కేంద్రాలతో పాటు ఇటీవల జోన్‌కు ఒకటి చొప్పున మహిళా పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా యూసుఫ్‌గూడ పోలీస్ బెటాలియన్‌లో వెస్ట్ జోన్ ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ సేవలందిస్తుంది. రాష్ట్రంలో 35 ఏండ్ల తరువాత తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోలీస్ స్టేషన్‌ల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్త మహిళా ఠాణాలు కొలువుదీరాయి. ప్రభుత్వ ఆదేశాలతో జీఓ నంబర్ 32 ప్రకారం ప్రతి జోన్‌లో మహిళా పోలీస్ స్టేషన్‌ల ఏర్పాటుకు నాటి నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ చొరవ తీసుకున్నారు. ఈ పోలీస్ స్టేషన్‌లలో మహిళలు, కుటుంబ సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకు.. తగిన న్యాయ సలహాలు.. సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్‌కు రోజురోజుకూ మహిళల ఆ దరణ పెరగడంతోపాటు సానుకూల వాతావరణంలో కేసులు పరిష్కారం అవుతుండటంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యూసుఫ్‌గూడ మహిళా ఠాణాలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాసబ్ ట్యాంక్, ఫిల్మ్‌నగర్, మధురానగర్, బోరబండ, ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ల పరిధిలోని బాధితులు ఫిర్యాదులు చేయవచ్చు.